# రేపటి హీరో

## శిమండి రామారెడ్డి

జగన్మోహనరావు జగమంతటికీ అందగాడు కాకపోయినా ఆ ఊరికి అందగాడనే ఫీలింగు ఆయనకి వుంది అందుకే పుట్టుకతో పెట్టుకున్న పేరు అప్పలసామిని మార్చేసి ఆ ఊరికి హీరో గనుక కప్పకు నుయ్యి సముద్రంలాగా యితగాడికి ఆ ఊరే ప్రపంచం ఆ ప్రపంచానికి ఏకైక నవమోహనుడు యితడే గనుక ఆ పేరు పెద్దయ్యాక పెర్మినెంట్‌గా కన్‌పర్మ్ చేసుకున్నాడు చేతిమీద పేరు పచ్చ పొడిపించుకొని మరీ

జగన్మోహనరావుకి సినిమా పిచ్చి వుంది ఈ పిచ్చెక్కించింది కూడా ఊళ్ళో జనమే ఎన్ టి రామారావుకి నీకు అట్టే తేడాలేదు అదృష్టం తప్పితే అంటే నిజమేనేమో అనుకున్నాడు వౌ రా మెయి లెక్కేసి మద్రాసులో కొత్తగా కుట్టించుకున్న సపారీ డ్రస్సు వేసుకొని మొనిలిసా కళ్ళద్దాలు మోర్‌మార్కెట్‌లో కొనుక్కున్నవి తగిలించుకొని– ముప్పయి రోజుల్లో తమిళ బాష పుస్తకంని రీడర్స్ డైజెస్ట్ లెవెల్‌లో చేతిలో పుచ్చుకుని మద్రాసు పురవీదుల్లో తన అందాన్ని ద్విగుణీకృతం చేసుకుంటూ తను ఎవరి దృష్టినైనా పడక పోతానా అంటూ సంచరించ సాగాడు అతడి ఊహ కరెక్టే అయింది ఒక డైరెక్టరు దృష్టిలో పడ్డాడు అతగాడు గొప్ప సీనియర్ సిన్సియర్ డైరెక్టరు పేరు కామేశ్వర్రావు ప్రస్తుతానికి పిక్చర్లు లేకపోయినా తీయబోయే చిత్రం తాలూకు కథా చర్చలో పాల్గోవడం అతడి అలవాటు అతడి దృష్టిలో పడటం మన హీరో గ్రహపాటు!

విషయం విన్నవించు కున్నాడు మీ దృష్టిలో పడటం నా పూర్వజన్మ సుకృతం అన్నాడు ఏదయినా వేషం మీరు యిప్పిస్తే పట్టు పంచె పట్టు జుబ్బా కుట్టిస్తా అమ్మగారికి నల్లిస్టోర్స్‌లో పట్టు చీర కొనిపెడతా– హీరోగా ఎస్టాబ్లిష్ అయిపోతే నా చర్మం వొలిచి చెప్పులు కుట్టించి పెడతాను అంటూ ఎవేవో పెడతాను అని కాబోయే మంత్రి గారిలా వాగ్దానాలు చేయసాగాడు దొంతరలుగా సర్! యివిగో పుస్తకాలు యిందులో అబినయం గురించి కావలసిన వివరాలు వున్నాయి వాటిని ఆకళింపు చేసుకొని అద్దంలో అబినయం బాగా ప్రాక్టీసు చేసుకొని నెల రోజుల తరువాత బయలు దేరిరా నేను నేను తీయబోయే సినిమాలో తప్పకుండా చాన్సు యిస్తాను అని వెన్ను చరిచేసరికి సరాసరి ఊళ్ళో పడ్డాడు

జగన్మోహనరావు మద్రాసు నుండి వచ్చాడని తెలిసే సరికి ఊళ్ళో వారి పలకరింపుల్లో చాలా వ్యత్యాసం కనిపించింది సినిమాస్టార్‌ని చూసిన ఎక్స్‌ప్రెషన్ వాళ్ళ మొహాల్లో కనిపించింది జగన్మోహనరావు పొంగి పోయాడు డైరెక్టరు గారు యిచ్చిన పుస్తకాల్ని కంఠస్థం పట్టేసి నమిలేసి మింగేశాడు ఒక అబినయం ప్రాక్టీసు చేయాలి ఉదయం టాయిలెట్ అయినపుడు అద్దం ముందర గంటల తరబడి పిచ్చివాడిలా మొహంలో మారే రంగుల్ని గమనించి సంబరపడే వాడు రోడ్డు మీద కొస్తే మంగళ షాపులో అద్దం ముందు ఆసనం వేసుకొని కూరుకు పోయేవాడు నలుగు రయిదుగురు బలవంతాన బయటకు నెట్టితే గాని బయటపడే వాడు కాదు అంత సాదన చేసేశాడు మెట్యూరిటీ వచ్చేసింది అబినయం విషయం యిచ్చిన ఎక్స్‌ప్రెషన్ యివ్వకుండా గంటల తరబడి అద్దం ముందు గడిపేయ గలడు అలాగే కెమరా ముందు కూడా ఆ ధైర్యంతోనే మద్రాసు పయన మయ్యేడు


డైరెక్టరు గారికి ప్రెజెంటేషన్లు స్వీట్సు హాట్సూ జీడిపప్పు ఇత్యాది స్పెషల్ ఎట్రాక్షన్స్‌తో బయలుదేరి వచ్చేసరికి కామేశ్వర్రావు గారు తబ్బిబ్బయి పోయేరు ఎంత సహృదయత! ఏది నాయనా అబినయం చూపించు! అని అడగడం పూర్తి కాకముందు అబినయ బ్రహ్మ అని బిరుదు యిచ్చేలా అబినయం చేసి చేసి వొదిలేశాడు కామేశ్వర్రావు గారు అదిరి పోయారు

నాయనా! అబినయింలో నూటికి నూటపది మార్కులు వొచ్చినట్టే అయితే సినిమా హీరో కావాలంటే అబినయంతో బాటు నృత్యం కూడా అవసరం ఈ రోజుల్లో డాన్సస్ ఎవరు బాగా చేస్తారో వారికే కుర్రకారు పాలోయింగ్‌వుంది డాన్సులో మాడ్యులేషన్ డాన్సు వెస్ట్రన్‌డాన్సు ఎందుకయినా మంచిది క్లాసికల్ డాన్సు నేర్చుకో! నెలరోజులు టైముపడుతుంది నీకు హీరో చాన్సు తప్పకుండా వుంటుంది శుబస్యశీఘ్రం అంటూ ఆశీర్వదించేసరికి జగన్మోహనరావు తన వూరికి స్నాప్‌బ్లాకులో (సినిమా ల్లో షడన్‌గా డిసిప్పియర్ అయినట్టు) మాయమైపోయాడు ఊళ్ళోవాళ్ళకు జగన్మోహనరావు మీద రోజరోజుకీ క్రేజు పెరిగిపోతుంది కామేశ్వరరావుగారు చెప్పిన మూడు వెరైటీ డాన్సులు నేర్చుకోవడం మొదలుపెట్టాడు అసలు నడవడం మానేశాడు రోడ్డుమీద నుండి డాన్సు చేస్తూనే తను వెళ్ళవలసిన చోటికి వెళ్ళేవాడు మూవ్‌మెంటు లేకుండా మాట్లాడేవాడుకాదు ఊళ్ళో చిన్నా పెద్ద అంతా ఈ జగన్మోహనరావులో వున్నఫళంగా అపర నటరాజు' ఆవిర్భవించాడేమో అనుకొని వంగివంగి నమస్కాలు చేసేవారు జగన్మోహనరావు తబ్బిబ్బయిపోయే వాడు తను యింట్లో వాళ్ళనీ ఊళ్ళోవాళ్ళనీ డాన్సుచేయించేవాడు ఇది తట్టుకోలేక ఊళ్ళో వాళ్ళంతా యింకా ఆలస్యం దేనికి, వెంటనే మెయిలెక్కి మద్రాసుచేరిపో సినిమాల్లో హీరో చాన్సు ఖాయం! యిప్పుడున్న హీరోల్లో ఎవరూ నీ లాగా డాన్సు చేయలేరు అని అబయహస్తం యిచ్చి మెయిలెక్కించేశారు

మద్రాసులో చేరిన జగన్మోహనరావు దర్శకోత్తముడి మేడమెట్లెక్కుతూనే డాన్సు చేయడం మొదలుపెట్టి నమస్కారంకూడా డాన్సు బంగిమ లోనే పెట్టాడు తన పవరు చూపించాడు గురుదేవులు కోరినవి మూడు వెరైటీ డాన్సులు మాడ్రన్ వెస్ట్రన్ క్లాసికల్ – అయితే యితగాడు నాలుగోరకం డాన్సు కూడా చేసి చూపించాడు దర్శకుడు కామేశ్వర్రావు కిదేం అర్థంకాక దీన్నేం డాన్సు అంటారు శిష్యా' అని అనుమానాస్పదంగా అడిగాడు దీన్ని బ్రేకు డాన్సు అంటారు గురుదేవా! అని సవినయంగా మనవిచేశాడు అనగా స్పష్టంగా వివరిచగలవా! అని అడిగేడు గురువుగారు బ్రేకు డాన్సు అనగా అంటూనే గొంతు సవరించుకొని అబినయంచేసి చూపిస్తూ గురుదేవా! ఏం లేదు ఒంటికి పైత్యం ప్రకోపించినపుడు కాళ్ళు చేతులు మెడకాయి ఒకటేమిటి శరీరంలో కదలవలసిన అవయవాలన్నీ కదులుతాయి అలా కదిలేలా మూవ్‌మెటు (కదిలించి) చూపించడమే బ్రేకు డ్యాన్సు అంటూ మూర్చ రోగి పడిపోయినట్టు పడిపోయి కాళ్ళు చేతులు మెడ సూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్ స్పీడులో కదిలించసాగాడు కామేశ్వరుడికి కంగారుపుట్టింది ఆగు నాయినా! అద్భుతం! అమోఘం! నువ్వు డాన్సులో నూటికి నూట యాభై మార్కులు తెచ్చుకోగలవు అయితే మరో చిన్న మానవప్రయిత్నం నీ కృషి లోపం లేకుండాచేయి అన్నాడు నెమ్మదిగా జగన్మోహనరావు బ్రేకు డాన్సు చేసున్నాడేమో అప్పటికే తడిచి ముద్దయిపోయాడు మళ్ళీ చెమట్లు పట్టడం మొదలెట్టాయి నువ్వు అబినయ బ్రహ్మ అపర నటరాజువి కాని పైట్సు ఈ రోజు సినిమాకి కావలసిన ముఖ్యమయిన క్వాలిపికేషను పైట్సుతో ముక్కు మొహం వున్నా లేకపోయినా కోతిలా గెంతులు వేసి దున్నపోతులా నలుగుర్ని చిత్తుచేసే పైయిట్ ఎవరికి సొంతమో వాళ్ళే హీరోలుగా రాణిస్తున్నారు ఒక్క నెలరోజులు నీ విలువయినకాలం స్పేర్‌చేయి! రేపటి హీరోవి నువ్వే! అంటూ దర్శకుడు జగన్మోహనరావు బుజం చరిచేసరికి కొండంత బలంవచ్చింది ఒక్క కుదుపులో మద్రాసు నుండి తన పుట్టిన ఊరికి జంప్‌చేసినట్లు ట్రెయిన్‌లో తిరుగుముఖంపట్టాడు ట్రెయిన్‌లోనే పైట్ నేర్చుకుందామన్న దుగ్ధతో

నలుగుర్ని తన్ని మొహం వాచిపోయ్యేలా చివాట్లు వీపుమీద పలచగా నాలుగు అట్లు తిన్నాడు


ఊళ్ళోకి వచ్చిన హీరో జగన్మోహనరావుని ఊరంతా ఏవయిందిరా! ఈసారి ఏం ముంచుక్కొచ్చింది? అని అడిగేరు ఫయిట్ పయిట్ నేర్చుకోవాలి! ఇండస్ట్రీలో వున్న హీరో లందర్నీ మించిపోవాలి నేను సూపర్‌స్టార్‌ని అయిపోవాలి! స్థిర నిశ్చయంతో అన్నాడు అనడమేవిటి? అపుడే నలుగుర్ని తన్నాడు కూడా తనేపనిచేసినా పయిట్ లాగే వుండేది ఊళ్ళోవారందర్నీ తన్నాడు – తన్నులు తిన్నాడు యింట్లోవారిని తన్నాడు తన్నులు తిన్నాడు అందరిదగ్గరా చెడ్డయిపోయాడు వీడికేం భూతం పట్టిందిరాబాబో ఎవరు కనిపిస్తే వాళ్ళను తంతున్నాడు వీడిసినిమా పైత్యం మండిపోను ఎంత ప్రకోపిస్తే మాత్రం కనిపించే మనుషుల్ని పశువుల్ని రాళ్ళు రప్పలు అన్నిటినీ తన్నేయడమేనా? అని అందరూ తీర్మానించుకొని అబ్బాయ్ నువ్వు హనుమంతుడంతటివాడివి అరిఇలో సందేహంలేదు నీ శక్తి నీకు తెలియడం లేదు మాకు తెలుస్తుంది! నువ్వు యిక్కడ వుండ వలసినవాడివికావు మేం తలో యింత చందావేసి యిస్తాం మద్రాసు వెళ్ళిపో అక్కడే శాశ్వతంగా వుండిపో! అంటూ సోర్సేడ్‌గా చెప్పేరు రేపటి హీరో పాకెట్ ఖర్చులకోసం కొంత డబ్బు జేబులో పెట్టి నువ్వు సూపర్‌స్టారు అయ్యేతరువాత పెద్దఎత్తున సన్మానం ఏర్పాటుచేసి నిన్ను మేం పిలిచినంతవరకు రావద్దు అలా రానని మాట యివ్వు! అని చేతిలో చెయ్యి వేయించుకొని ...ల్లించుకొని మరి మెయిలు ఎక్కించారు



దర్శకశ్రేష్ఠుడు కామేశ్వరుడి ముందు ప్రత్యక్ష మవ్వడమే డాషింగ్ అండ్ డైనమిక్‌గా ప్రత్యక్ష మయ్యాడు గురుదేవా! నమోనమః అంటూ సాష్టాంగనమస్కారం చేశాడు. తను నేర్చుకున్న పయిట్లు జిమ్నాస్టిక్స్ అన్నీ నేర్చుకున్నవన్నీ ప్రదర్శించాడు కామేశ్వరుడి గుండె ఆగినంత పనయింది ఈ లోకంలోకి వచ్చేసరికి నిముషాలు పట్టాయి తేరుకొని ఓ పెద్ద జగ్గు నిండా మంచినీళ్ళు తాగి జగన్మోహనరావు! నీ ప్రతిబ నీ గొప్పదనం నీ కృషికి నా కళ్ళు బైర్లుకమ్మి, తల తిరిగిపోతుంది నువ్వు నువ్వే! నీకు సాటి మరొకరు లేరు కాని అంటూ నీళ్ళు నమిలాడు

జగన్మోహనరావు గుండె ఝల్లుమంది ఈ కానీకి అర్థం ఏమిటో బయంగావుంది మళ్ళీ వూరు

# ఇ·వేమన·పద్యాలు




వేష భాష లెరిగి కాషాయ వస్త్రముల్
కట్టినపుడె ముక్తి కలుగబోదు
తలలు బోడులైన తలపులు బోడులా
విశ్వదాభిరామ వినురవేమ

పంపించడుకదా – ఏమంటాడో ఏమో గుండె వేగంగా కొట్టుకుంటుంది శరీరంలో రక్త ప్రసరణ ఎక్కువయ్యింది చెప్పండి గురువుగారూ! మీ కానీ కి అర్థం తెలుసుకుందామని కొండంత ఉత్సాహంగావుంది! .అన్నాడు చేతులు ముడుచుకొని

నువ్వు అబినయం అమోఘంగా చేస్తున్నావు అయితే నీ లాగా అబినయంచేసే మహానటులు మన యిండస్ట్రీలో ఒక రిద్దరుకారు చాలామంది పోటీపడుతున్నారు అలాగే డాన్సు విషయంలో

## "రేపటి హీరో"

నీలాగే చేసే డాన్సు సామ్రాట్‌లు ఒహ్ చాలామంది వాళ్ళు డాన్సు చేస్తూ యిండస్ట్రీని డాన్సు చేయిస్తున్నారు పోతే పయిట్ అచ్చు నీలాగే ఫయిట్ చేసే పయిట్‌శ్రీలు అపర హనుమంతుళ్ళు యిప్పుడు ఒకరి కొకరు పోటీగా కొట్టుకు చస్తున్నారు నువ్వు నేర్చుకున్న మూడు విద్యల్లోనూ సరిసమానంగా పోటీపడే హీరోలున్నారు నువ్వు స్పెషల్ ఎట్రాక్షన్‌తో కోహినూర్ వజ్రంలా ప్రత్యేకతతో పిలిం యిండస్ట్రీలో ప్రకాశించాలంటే యిండస్ట్రీలో యింతవరకు ఏ హీరోకి అనువుగానిది అనితరసాద్యమయిందీ సాదించాలి అపుడే నువ్వు సూపర్‌స్టార్‌వి రేపటి హీరోవి అవుతావు! అన్నాడు గురుదేవుడు యోగముద్రలో కూర్చొని జగన్మోహనరావు బవిష్యత్తుని చూస్తూ – శలవియ్యండి గురుదేవా? అయితే తిరిగి మా స్వగ్రామం మాత్రం వెళ్ళను వెళితే నన్ను బతకనివ్వరు నేను హీరోని కావాలంటే ఆ అనితర సాద్యమయిన విద్య ఏదో యిక్కడెక్కడో దగ్గర్లో నేర్చుకొనే, ఏర్పాటు చెయ్యండి ఖర్చు వుండకూడదు ఈసారి నేను తిరిగి వచ్చేక నన్ను తప్పకుండా హీరోగా పెట్టి మీరు సినిమాతీయాలి తీయకపోయారో నా శవమే మీ కళ్ళముందర కనిపించేది అని మాట వరసకు అన్నాడేగాని ఎక్స్‌ప్రెషను మాత్రం మీ తోలు వొలిచేస్తాను పీక• నొక్కేస్తాను రక్తం పీల్చేస్తాను అన్నంత పోర్సుగా వుంది ఆయన డైలాగు మాడ్యులేషను అర్ధమయింది విషయం దర్శకోత్తముడికి – తత్తరపడుతూ అంతదూరం ఎందుకు నాయనా నువ్వు ఎలాగైనా రేపటి హీరోవే! అంటూ బుజం చరిచేడు

ఈ మాట యింతకుముందు విన్నప్పుడు శరీరం పులకరించేది మనసు గాల్లో తేలిపోయేద్ది యిప్పుడు న్యూట్రల్‌గావుండిపోయింది చెప్పండి గురువుగారు నన్ను ఏం చేయమంటారో? నేను సినీపీల్డులో హీరోగా తారాపదంలో ప్రకాశించాలి! సూపర్‌స్టార్‌ని కావాలి! రేపటి హీరోని కావాలి! అందుకోసం ఏమయినా చేస్తాను అన్నాడు స్థిర నిశ్చయంతో గంబీరస్వరంతో బేస్‌లో క్లోజప్ ఎక్స్‌ప్రెషన్‌తో

ఎ వయినా చేస్తావా? ఏదో ప్లాష్ వెలిగి అడిగేడు దర్శకుడు జగన్మోహనరావు పట్టువదలని పరిశీలనగా చూస్తూ

"చేస్తాను! స్థిర సంకల్పంతో అన్నాడు రేపటి హీరో

చేస్తావా? మళ్ళీ రెట్టించాడు దర్శకుడు

చేస్తాను! అదే శృతిలో సమాదానం చెప్పేడు హీరో

చే స్తా వా? చెయ్యిచాచి అడిగేడు డైరెక్టరు

చేస్తా ను! చేతిలో చెయ్యివేశాడు హీరో

అయితే వెంరనే వెంరనే సస్పెన్స్‌లో వుంచాడు డైరెక్టరు – ఆ సస్పెన్స్ బరించలేకపోయాడు హీరో

వెంరనే ఏంగ్జైటీతో అడిగాడు హీరో

వెంరనే సర్కస్ కంపెనీలో చేరిపో సర్కస్ పీట్స్ అన్ని నేర్చుకో! యిప్పటివరకు మన హీరోల్లో సర్కస్ పీట్సు చెసేవాళ్ళు ఎవరూలేరు రేపు నువ్వౌస్తావు! రేపటి హీరోవి అవుతావు! దర్శకుడు ఆ మాట పూర్తిచేయకముందే జగన్మోహనరావు అక్కడనుండి మాయమైపోయాడు రేపటి హీరో సర్కస్ కంపెనీలోకి □